ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 12-10.2025 సమయం : 18.10 గంటలు

1. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

2. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీకి సంబంధించిన 4092 ఉద్యోగుల సేవలను మరో ఏడాదిపాటు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

3. నదీ జలాల వినియోగం, నీటి హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

4. ప్రజలకు సాధికారత, ప్రభుత్వాలకు జవాబుదారితనం పెంపొందించే సమాచార హక్కు చట్టం ఎంతో కీలకమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

రేవంత్ రెడ్డి- SRSP

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టుగా నామకరణం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గోదావరి జలాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రవహిస్తున్నాయంటే అందుకు కారణం రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిదని రేవంత్ రెడ్డి అన్నారు.

BITE

DESK

ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయన ఈ రోజు పర్యటించారు. వెంకటగిరిలో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యంగా కొనసాగిస్తూ.. తెలంగాణ సమగ్ర వికాసానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు అందించామని ఆయన వెల్లడించారు.

DESK

RTI

2005వ సంవత్సరం అక్టోబర్ 12 నుంచి అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం చారిత్రాత్మకమైందని, పౌరులకు సాధికారత కల్పించడానికి, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి ఈ చట్టం ఉపకరిస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి నేటితో 20 ఏళ్లు పూర్తైన సందర్భంగా గాంధీ భవన్ లో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం అమలు పట్ల కేంద్రంలోని NDA ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆయన అన్నారు.

DESK

సుప్రీంకోర్టుకు జీవో 9

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని తెచ్చిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడంతో సుప్రీంకోర్టుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. రేపు కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయనుంది . మంత్రులు

పొన్నం ప్రభాకర్ ,  వాకిటి శ్రీహరి ,   పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రేపు ఢిల్లీ వెళ్తారు.

DESK

పత్తి కొనుగోలు

పత్తి సేకరణపై వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో ఈ రోజు సమావేశం నిర్వహించారు. సీసీఐ ఆహ్వానించిన టెక్నికల్ టెండర్ల గడువు నిన్నటితో ముగిసిందని.. అధికారులు మంత్రికి తెలియజేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత జిన్నింగ్ మిల్లుల జాబితాను జిల్లా కలెక్టర్లకు తెలియజేయాలని, ఆయా మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

DESK

టీచర్లు విదేశీ పర్యటన

ప్రభుత్వ టీచర్లు ,  ప్రధానోపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ఎక్స్పోజర్ సందర్శనలు,  విద్యా మార్పిడి కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ సం        వత్సరం  అక్టోబర్, నవంబర్ నెలలో సింగపూర్ , ఫిన్ లాండ్, వియత్నాం,  జపాన్ దేశాలను ఉపాధ్యాయులు

సందర్శిస్తారు. ఆ దేశాల్లో అమలు చేస్తున్న విద్యావిధానాలను, పాఠశాలల పరిస్థితులను, సదుపాయాలను, బోధనా రీతులను అధ్యయనం చేస్తారు.

DESK

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్రంలో నది జలాలను వినియోగించుకునే విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటి హక్కుల విషయంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన అన్నారు. తుమ్మిడిహట్టికి డీపీఆర్ రూపొందించి బ్యారేజ్ నిర్మిస్తామని ఆయన అన్నారు. బనకచర్ల డీపీఆర్ ను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని, ఇందుకు సంబంధించి తమకు లేఖ రాసిందని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించడంపై మంత్రి ఉత్తమ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

DESK

జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం రేపు నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రేపటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీస్ లో నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్లకు

అధికారులు ఇప్పటికే ఏర్పా ట్లు పూర్తి చేశారు.  ఈ నెల  22న నామినేషన్ల పరిశీలన , 24వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. నవంబర్   11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది.

DESK

మంత్రి గడ్డం వివేక్

కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన   అర్హులైన  బాధితుల కు   నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు.  చెన్నూరులోని తన క్యాంపు కార్యాలయంలో.. కోటపల్లి మండలం బబ్బెర చెలక, దేవులవాడ గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి    పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా బ్యాక్ వాటర్   తో పంట పొలాలు , కొన్ని నివాస ప్రాంతాలు ముంపుకు గురై ప్రజలు ఎంతో నష్టపోయారని మంత్రి పేర్కొన్నారు.

సౌండ్ బైట్: మంత్రి వివేక్

పీటీసీ మంచిర్యాల జిల్లా

KTR

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.తారకరామారావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావునే విమర్శిస్తున్నారని ఆయన అన్నారు.

DESK

గురుకుల ఉద్యోగులు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్ లను మరో ఏడాది పాటు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. 4092 గురుకుల ఉద్యోగుల సేవలను పునరుద్ధరించడం తెలంగాణ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

PN

సీతక్క

మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ఆధునీకరణ పనులను ఈరోజు మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..

BITE

PTC Mulugu Dist